www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
06 సెప్టెంబర్ 2023


# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## కేంద్ర ఓబీసీ లో చేర్చాల్సిందే..

రానున్న అసెంబ్లీ ఎన్నికల ముందే వీరశైవ లింగాయత్ లింగ బలిజలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప డిమాండ్ చేశారు.

2



## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ ఆవరణలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్ట్ 30, 31వ తేదీలలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులలో లక్కీ డ్రా ద్వారా విజేతల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.

3



## గీతంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా, కృ తజ్ఞతాపూర్వకంగా నిర్వహించారు.

2




## సమాజ నిర్మాణంలో

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

- ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులకు గుర్తింపు
- రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్
- సంగారెడ్డిలో ఘనంగా గురుపూజోత్సవం
- 120 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**సంగారెడ్డి, విశాలభారతి :**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అజ్ఞానమనే చీకటిని పారదోలి జ్ఞానాన్ని ప్రసాదించేది గురువులని జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ ర్సన్ మంజుశ్రీ మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞాన జ్యోతిని ప్రసాదించి విజ్ఞానం వైపు నడిపించేది గురువులన్నారు. ఉపాధ్యాయులు వేలాదిమంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే మరో బ్రహ్మలని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు కార్పొరేట్ కు దీటుగా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారన్నారు. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఒక్క ఉపాధ్యాయుడు వేలాది మంది విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతాడని, ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంజుశ్రీ, చింతా ప్రభాకర్ ఉత్తమ ఉపాధ్యాయులకు

..మిగతా |2| లో

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్
- కమిషనరేట్ పరిధిలోని పీఎస్‌లలో అర్ధరాత్రి తనిఖీ



**ఎల్బీనగర్, విశాల భారతి:** శాంతి భద్రతల పరిరక్షణ, సిబ్బంది పనితీరు సమీక్ష, నేరాల అదుపు చర్యలలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి, ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్, మీర్పేట్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్‌మెట్, సరూర్ నగర్, చైతన్యపురి పీఎస్‌లను రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్ సోమవారం అర్ధరాత్రి తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్లో రాత్రిపూట విధుల్లో ఉన్న సిబ్బంది, పెట్రోలింగ్

..మిగతా |2| లో

మధు యాష్కీపై జరుగుతున్న

## దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

2



2

## ఉపాధ్యాయులు భవిష్యత్ మార్గనిర్దేశికులు

1000 మంది ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి మల్లారెడ్డి

## ప్రాణనష్టం జరగకూడదు

ముందు జాగ్రత్తతో ఉండాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

3



vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com






## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**మొదటిపేజీ తరువాయి**

అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలందించిన 120 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జడ్పీ చైర్పర్సన్, చింతా ప్రభాకర్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మేమంటో, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నరహరి రెడ్డి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, ప్రభు గౌడ్, డిఆర్ఓ నగేష్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ అవార్డు గ్రహీతలు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**

కార్లు, బ్లూ కోల్ట్స్, కానిస్టేబుల్, ఇతర స్థాయిల అధికారుల పనితీరు పరిశీలించారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. రాత్రి పూట విధుల్లో మరింత శ్రద్ధగా పనిచేయాలని, తద్వారా స్మగ్లింగ్ వంటి వివిధ రకాల అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవచ్చని తెలిపారు. రాత్రి పూట పని చేసే ఉద్యోగులు, మహిళలు మరియు ఇతరులకు ఎటువంటి వేదింపులు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం వచ్చే ఫోన్ కాల్స్ కు తక్షణమే స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని



పేర్కొన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది సమర్థవంతంగా పని చేసేలా మానిటర్ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్లకు సంబంధించిన వెహికల్ చెకింగ్ పాయింట్స్ లను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూడాలని, గంజాయి స్మగ్లింగ్ ను అరికట్టాలని సిబ్బందికి సూచించారు.



## కేంద్ర ఓబీసీ లో చేర్చాల్సిందే..

**రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప.**

**హైదరాబాద్,విశాల భారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల ముందే వీరశైవ లింగాయత్ లింగ బలిజలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కులాలను జాతీయ ఓబీసీ జాబితాలో చేర్చే విషయంపై మంగళవారం న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ లో నేషనల్ బీసీ కమిషన్ చైర్మన్ ఆహిర్ గంగారం నేతృతంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య, పార్లమెంటరీ బోర్డు సభ్యులు బీబీ పాటిల్, బీసీ కమిషన్ మెంబర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు హాజరై చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న 90 శాతం మంది వీరశైవ లింగాయత్లకు లింగ బలిజలకు గత 14 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. విద్యా ఉద్యోగ సంక్షేమ పథకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని సమావేశంలో గట్టిగా వినిపించడం జరిగిందని తెలిపారు. జాతీయ బీసీ కమిషన్ సభ్యులు అధికారులు ఇది వాస్తవమేనని వీరశైవ లింగాయత్ లింగ బలిజలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చుటకు కేంద్ర ప్రభుత్వానికి రెకమెండ్ చేస్తూ నివేదికలు పంపిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. రానున్న ఎన్నికల కంటే ముందే ఓబీసీ జాబితాలో చేర్చుటకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తో మాట్లాడేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, దినేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు భవిష్యత్ మార్గనిర్దేశికులు

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్.వి.ఎం బ్యాంకట్ హల్ నందు పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల ఆద్వర్యంలో నిర్వహించిన గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాద్యాయుని, ఉపాధ్యాయులను మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని ,సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. సమాజ మార్పు కోసమని అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులే నిజమైన ప్రజా సేవకులని కొనియాడారు.గత పాలకుల హయాంతో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని అనేక మంది విద్యార్థులు.. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ పెద్దలు, నాయకులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఉపాద్యాయుని, ఉపాధ్యాయులను మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని,సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. సమాజ మార్పు కోసమని అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులే నిజమైన ప్రజా సేవకులని కొనియాడారు.గత పాలకుల హయాంతో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని అనేక మంది విద్యార్థులు.. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ పెద్దలు, నాయకులు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**పటాన్‌చెరువిశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా, కృతజ్ఞతాపూర్వకంగా నిర్వహించారు. యువతను సన్మార్గంలో నడుపుతూ, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చేలా అంకితభావంతో పనిచేస్తున్న విద్యావేత్తలను ఈ సందర్భంగా సత్కరించారు. గౌరవప్రదమైన అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి పలు కార్యక్రమాలను నిర్వహించారు. మనదేశంలో ప్రతియేటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు. ఇది ప్రఖ్యాత తత్వవేత్త, పండితుడు, భారత రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని సూచిస్తుంది. విద్యార్థుల జీవితాలలో ఉపాధ్యాయులు చేసిన అమూల్యమైన సేవలను ఈరోజున స్మరించుకోవడం పరిపాటిగా మారింది. గీతం హైదరాబాద్ అధ్యాపకులకు కలకాలం గుర్తుండిపోయేలా ఉపాధ్యాయ



దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించి, వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనల ద్వారా వారి ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న అధ్యాపకులకు గీతం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు




హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల అంకితభావం, అభిరుచి, అచంచలమైన నిబద్ధత మనందరికీ స్ఫూర్తినిస్తాయని, ఈ కార్యక్రమ నిర్వహణలో వారి అమూల్యమైన సహకారం గర్వించదగినదని అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్ స్వాగత వచనాలతో ఆరంభమైన ఈ వేడుకలలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మధుర క్షణాలను పంచుకున్నారు. తేనీటి విందుతో ఈ వేడుకలు ముగిశాయి.

# మధు యాష్కీ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం



## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ స్టేట్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్


**ఎల్బీనగర్ , విశాల భారతి :** మాజీ ఎంపీ, తెలంగాణ ఉద్యమ నాయకుడు మధు యాష్కీ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న తర్వాత జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ ప్రకటన చేయాల్సి వస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన అగ్రకుల నాయకులు మధు యాష్కీ పై ఇలాంటి దుష్ప్రచారం చేయడం తగదన్నారు. అన్ని రాష్ట్రాలలో స్క్రీనింగ్ కమిటీలలో ప్రచార కమిటీ చైర్మన్ ఉండడం సర్వసాధారణం కానీ, తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందిన మధు యాష్కీగౌడ్ ను స్క్రీనింగ్ కమిటీలో వేయనప్పుడు మాట్లాడని వారంతా ఇప్పుడు మాట్లాడడం సరికాదన్నారు.

ఇది దొరల దురహంకారానికి నిదర్శనమని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కృషిచేసిన బలహీన వర్గాలపై అవాకలు చెవాకులు పేలితే రానున్న రోజులలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తప్పుడు ప్రచారానికి పాల్పడిన వారు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నేతలు ఖండించకుంటే హైకమాండ్‌దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

# ప్రాణనష్టం జరగకూడదు

**సంగారెడ్డివిశాలభారతి:** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో జిల్లాలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు, తదితర విషయాలపై జిల్లా అధికారులు, డివిజనల్, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో కావాల్సిన వర్షపాతం కన్నా ఎక్కువ వర్షం పడిందన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా వారిని సంరక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాటు చేసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ట్యాంక్ లన్నింటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలించాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్లు, కల్వర్ట్స్, కాజ్వేస్ అలుగు పారుతున్నవాటిని మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు గ్రామపంచాయతీ ప్రతినిధులు, కార్యదర్శితో కలిసి సంయుక్తంగా పరిశీలించి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ట్యాంకుల ను పరిశీలించి నివేదిక ఇవ్వాలని, అదే విధంగా సమస్యత్మకమైన వాటిని గుర్తించి వాటి వివరాలు, తీసుకున్న చర్యల నివేదికను ఇవ్వాలని, రిజర్వాయర్స్ కు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని నీటిపారుదల శాఖ ఎస్ఈకి సూచించారు. పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీలలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ వారి సిబ్బందితో లైన్ ఏరియాలను గుర్తించి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ కాలనీలో కూడా ఎక్కడా నీరు నిల్వ ఉండకూడదన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని స్పష్టంచేశారు. మురుగు కాలువలలో నీరు నిలవకుండా చూడాలని, నానిన గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి టాంటాం వేసి వారు సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాలతో జిల్లాలో ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలతో పాక్షికంగా, పూర్తిగా డామేజ్ అయిన ఇండ్ల వివరాల నివేదికను ఇవ్వాలని, వారంలోగా వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని అందజేసెలా చర్యలు తీసుకోవాలన్నారు. విరిగిన పోల్స్, తెగిన లైన్స్, కరంట్ స్తంభాల వద్ద, కరంట్ తీగల కింద, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉండకూడదని, అదే విదంగా బావులు వద్ద తడిసిన చేతులతో స్టాటర్ డబ్బాలు కానీ, మోటార్ సర్వీస్ వైర్ సరి చేయుట లాంటివి ప్రమాదకరమని రైతులను చైతన్య పరచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రోడ్లు, కల్వర్టుల పరిస్థితులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, లోలెవెల్ బ్రిడ్జిల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని పిహెచ్సిలు, సబ్ సెంటర్లు, ఆశాలు, ఏఎన్ఎంల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, 108 అంబులెన్స్ వాహనాలను ప్రాధాన్యత పరంగా ఆయా సెంటర్లలో అందుబాటులో ఉంచాలని డిఎం అండ్ హెచ్ఓకు సూచించారు. జిల్లా మండల కేంద్రాల్లో ఆయా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లే వారిని వెళ్ళవద్దని హెచ్చరించాలని, అదేవిధంగా గొర్రెలు, మేకలు, పశువులను బయటకు తీసుకు వెళ్ల వద్దని సూచించాలని ఆయా అధికారులకు ఆదేశించారు. రోడ్లపై నుండి నీటి ప్రవాహం వెళ్తున్న చోట దారి మూసివేసి, ప్రమాద హెచ్చరిక బోర్డ్స్ ను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి ఏ లాంటి నష్టం జరగకుండా చూడాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, పోలీస్, వ్యవసాయ, పంచాయితీ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల మరియు డివిజనల్ స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, డిఎల్పిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.



## సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో శ్రీరాములు పూజలు

**మహేశ్వరం, విశాల భారతి:** రావిర్యాలలో బోనాల పండుగ సందర్భంగా బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్గ్రామంలోని శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు తీసిన ఘట్టాలకు పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, జాపాల భావన సుధాకర్, రాజమోనిరాజు, బాకీ విలాస్, వెంకటాచారి, తలారి శ్రీనివాస్, కాటం భాస్కర్ గౌడ్, అశోక్ సహా పలువురు సర్దార్ పటేల్ యూత్ సభ్యులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్యకర్తకు 'అందెల' ఆర్థిక సాయం

**మహేశ్వరం, విశాల భారతి:** రోడ్డు ప్రమాదంలో గాయపడి చేయి కోల్పోయి.. అంగ వైకల్యంతో బాధపడుతున్న నాగారం మాజీ వార్డు సభ్యుడు జర్పుల శ్రీను నాయక్ ను బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పరామర్శించారు. మంగళవారం నాగారం ఎంపీటీసీ కుండె వెంకటేశ్విషయం చెప్పడంతో శ్రీనునాయక్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ కోసం నిరంతరం పని చేసే యువకుడైన శ్రీను నాయక్ చేయిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళ్లలా



అండగా ఉంటామని రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదారి జంగయ్య, కుండె వెంకటేశ్, కుమార్, సురేష్, యాదగిరి, స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారు.



## గురువుల పాత్ర వెలకట్టలేనిది

**కేశంపేట జడ్పీటీసీ తాంఢ్ర విశాలశ్రావణ్ రెడ్డి**

**షాద్ నగర్విశాలభారతి:** విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించి, లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహన కలిగించి, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి,ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ' అనే సూక్తి, తల్లిదండ్రుల తర్వాత గురువులకు ఉన్న ప్రాధాన్యంను తెలియజేస్తుందన్నారు. విద్యార్థుల జీవితాలను మలిచేది ఉపాధ్యాయులే అన్నారు.తమ అక్షరజ్ఞానంతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయుల కృషి అనన్య సామాన్యం అన్నారు.



## కొర్వి కృష్ణస్వామి జయంతి మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్,విశాల భారతి:** తొలి మాజీ మేయర్ స్వర్గీయ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతి మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్ను ముదిరాజ్ భవన్ లో ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సదానంద్ ముదిరాజ్, గొడుగు అంజనేయులు, పొట్లకాయల వెంకటేశ్వర్లు, దివాకర్, మోహన్ రావు, శ్రీకాంత్, మంద శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం (7న) బోయిగూడలోని ముదిరాజ్ భవన్లో కృష్ణ స్వామి జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కొర్రి కృష్ణ స్వామి పేరిట సేవలందించిన పలువురు ముదిరాజులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ జయంతి మహోత్సవాలకు ముదిరాజులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ముషీరాబాద్ గవర్నమెంట్ స్కూల్లో టిపిసిసి ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్ రావు టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పడు గురువులను గౌరవించాలని గురువులు విద్యతో పాటు సంస్కారం జ్ఞానము జీవన విధానం నేర్పించడంలో గొప్ప వ్యక్తులని కొనియాడారు.



## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

**జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి**

**సంగారెడ్డివిశాలభారతి:** ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ ఆవరణలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్ట్ 30, 31వ తేదీలలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులలో లక్కీ డ్రా ద్వారా విజేతల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రీజినల్ మేనేజర్ సుదర్శన్, డిప్యూటీ ఆర్ఎం దేవాదీనంతో కలిసి డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ప్రయాణికుల సమక్షంలో ఉదయం 10 గంటల నుండి 1030 వరకు ఈ కార్యక్రమానికి కొనసాగించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణించిన మహిళా ప్రయాణికుల్లో లక్కీ డిప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేసారు. అందులో మొదటి బహుమతి రూ. 25,000/ బాలమని రామక్కపేట్ కు 9010009314, రెండో బహుమతి రూ.15,000/ కల్పన, సిద్దిపేట్ కు 9848016048, మూడో బహుమతి రూ.10,000/ సిహెచ్. వసంత, సంగారెడ్డి 9492281971 విజేతలుగా నిలిచారు. విజేతలకు ఈ నెల 8వ తేదీ ఎంజీబీఎస్ లో టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.ఉపేందర్ ప్రయాణికులు , ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.